

మేధావుల ఫోరం కన్వీనర్‌గా జీవానందం



ప్రజాశక్తి - రాయచోటి

స్థానిక ప్రీతమ్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని కె.జీవా నందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకముంచి బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర ఉద్యోగ సంఘం, వివిధ వడ్డెర సంఘాల నాయకులు కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మేధావుల మౌనం సమాజానికి ప్రమాదకరమని మౌనం వీడి సమాజంలో జరుగుతున్న తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపాలని చెప్పారు. త్వరలో రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రతి జిల్లాకు ప్రాతినిధ్యం వహించేలా మేధావుల ఫోరాన్ని విస్తరించి ప్రకటిస్తానని పేర్కొన్నారు.

కానిస్టేబుల్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎస్‌పి

ప్రజాశక్తి-కురబలకోట

ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్న కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు అన్నారు. బుధవారం మండలంలోని కానిస్టేబుల్ రాత పరీక్షా పత్రాలు భద్రపరిచే మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలను ఆయన పరిశీలించారు. కెమెరాల ఏర్పాటు, పనితీరును పరిశీలించారు. కళాశాలల చుట్టుపక్కల ఏర్పాటు చేసిన భద్రతను స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పరిశీలించి, కో-ఆర్డినేటర్స్, పోలీస్ అధికారులకు, రక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఆర్మ్‌డ్ గార్డ్‌ను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించేలా తగిన ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మదనపల్లె డిఎస్‌పి కేశప్ప, ముదివేడు ఎస్‌ఐ సుకుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, వైస్ ప్రిన్సిపల్ కమల్ బాషా పాల్గొన్నారు.



మిట్స్ కళాశాల ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

'గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ గిరీష జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 26న స్థానిక పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించే 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన అన్నమయ్య జిల్లాలో గత ఏడాది ఆగస్టు 15న మొదటిసారిగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో బాగా నిర్వహించారని, ఈసారి కూడా 'ణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితరంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తహశీల్దార్, మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అక్రమ కట్టడాల తొలగింపును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

చెరువు కట్టపై అక్రమ కట్టడాల తొలగింపు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని కన్యకా చెరువు కట్టపై అక్రమ కట్టడాలు నిర్మించడంతో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజే అక్రమ కట్టడాలను స్వయంగా దగ్గరుండి సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తొలగింపునకు శ్రీకారం చుట్టారు. తహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజు కాళ్లకు దండం పెట్టి కట్టడాలు తొలగించ వద్దని వేడుకొన్న జాలరి కుటుంబాలు. తొలగింపు వద్దన్న వైసిపి నేతల విన్నపాన్ని సబ్ కలెక్టర్ తిరస్కరించారు. తొలగింపు సమయంలో మహిళా పోలీసులతో ఎస్‌ఐ మైనుద్దీన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చేసిన నందలూరు ఎస్‌ఐ మైనుద్దీన్

నేరాల నియంత్రణకు చొరవ చూపండి : సిఐ


ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నేరాల నియంత్రణకు మహిళా పోలీసులు చొరవ చూపాలని తాలూకా సిఐ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం తాలూకా పోలీస్ స్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పోలీసులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను గుర్తించాలన్నారు. ముఖ్యంగా మహిళా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా నేరఘటన చోటు చేసుకుంటే వెంటనే తాలూకా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దీంతోపాటు నేరస్థుల అరెస్టు, కేసుల దర్యాప్తునకు సహకరించాలన్నారు. మహిళా సమస్యలను సీఐ, ఎస్‌ఐల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా బార్యాభర్తల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలం టూ ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు చంద్రశేఖర్, సుదాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని విభిన్న ప్రతిభావంతులకు దుస్తులు, రూ.1500 నగదును టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్‌మోహన్‌రాజు బుధవారం పంపిణీ చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్‌టిఆర్ అని పేర్కొన్నారు. ఆయన తెలుగు ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచి పోయారన్నారు. ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకులు నరసయ్య, రాజంపేట మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు ఎద్దుల విజయసాగర్ మాట్లాడుతూ చమర్తి జగన్ మోహన్ రాజు పేదలకు సహాయం చేయడంలో ముందుంటారన్నారు. ఇలాంటి వ్యక్తిని రాజంపేట నియోజకవర్గంలోని ప్రజలందరు ఆదరించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నగదు, దుస్తులు పంపిణీ చేస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

వాహనాలకు పత్రాలు అవసరం


ప్రజాశక్తి-చిన్నమండెం

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు అన్ని పత్రాలు తప్పక తమ వద్ద ఉంచుకోవాలని ఎస్‌ఐ రమేష్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని రాయచోటి - బెంగళూరు జాతీయ రహదారిపై ఓవర్ లోడ్‌తో వెళుతున్న వాహనాలను నిలిపి డ్రైవర్లకు, ప్రయాణికులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనానికీ బీమా, ఇతర పత్రాలు కల్గి ఉండాలన్నారు. వాహనదారుడికి ప్రమాదం సంభవించినా, వాహనం దెబ్బతిన్నా ఇబ్బంది తలెత్తకుండా ఉంటాయని ఆయన సూచించారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి-కలకడ

జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలు, ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ గిరీష ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని నడిమిచెర్ల, ముడియంవారిపల్లె గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి కులాయి కనెక్షన్ తప్పకుండా ఇవ్వాలన్నారు. కుళాయి కనెక్షన్ లేకుండా ఒక ఇళ్లు కూడా ఉండకూడదన్నారు. అన్ని గ్రామాలలో క్లోరినేషన్ సిస్టమ్‌ను, ఎఫ్‌టికె పనితీరు, నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తాగునీటి పైపులైన్, లీకేజీ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తయ్యేటట్లు చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎటువంటి సమస్యలున్న సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హౌసింగ్ అధికారులను హెచ్చరించారు. ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి వాలంటీర్ల ద్వారా వంద శాతం పూర్తి చేయించాలన్నారు. ఇకెవైసి పురోగతిని ఎప్పటికప్పుడు ఎంపిడిఒలు పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత లోపం ఉన్న గర్భిణుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి సరైన పోషకాహారం అందించి రక్తహీనత నివారణకు క ృషి చేయాలని ఏఎన్ఎం లకు సూచించారు. గర్భిణులు, బాలింతలు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు, క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. చిన్నపిల్లలలో బరువు తక్కువ ఉండడం, ఎదుగుదల లోపం వంటి సమస్యలకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారం అందేటట్లు చూడాలని మహిళా పోలీసులను ఆదేశించారు. సచివాలయాల పరిధిలో హైరిస్క్ గర్భిణుల గుర్తించి చివరి వరకు వేచి ఉండకుండా ఆసుపత్రులలో చేర్పించి వారికి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చూడాలని ఏఎన్ఎంకు సూచించారు. జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలలో ఎలా అమలు అవుతుందని, మెనూప్రకారం సమయానికి భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా పాఠశాలలను తరచూ విజిట్ చేయాలన్నారు. సచివాలయాలలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు నిర్దేశించిన గడువులోగా ఇవ్వాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. హాజరు నమోదుకు సంబంధించి సచివాలయ ఉద్యోగులందరూ ముఖ ఆధారిత అటెండెన్స్ తప్పకుండా వేయాలన్నారు. అనంతరం సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల కేలండర్, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ఎస్ఎల్‌పి గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై అక్కడి ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి, తహశీల్దార్ రాము, ఎంపిడిఒ నారాయణ, ఎంఇఒ మునీంద్ర నాయక్, హౌసింగ్ ఎఇ రమణయ్య, ఎపిఒ చెన్నకేశవులు, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ఇరగన్న, పంచాయితీ కార్యదర్శులు సుబ్రమణ్యం, శివాజీ, నాగభూషణం, వైసిపి నాయకులు నరసింహారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నడిమిచర్ల సచివాలయ ప్రహరీ గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ గిరీష

అందరికీ ఆదర్శం నరసింహయ్య : సిపిఎం



నరసింహయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తెలకపల్లి నరసింహయ్య అందరికీ ఆదర్శంగా నిలిచారని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నరసింహయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏడు దశాబ్దాలపాటు కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆయన నిరాడంబరంగా ఉంటూనే బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా ఉద్యమాల్లో మమేకమవుతూనే మంచి ఉపాధ్యాయుడిలా రాజకీయ అర్థశాస్త్రాన్ని బోధించిన పాఠాలు ఎందరినో కమ్యునిస్టు ఉద్యమంలోకి తీసుకువచ్చిందన్నారు. జిల్లా నాయకులే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఆయన ఎంతో మంది ఉద్యమకారులకు మార్గదర్శి అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఎన్.చంద్ర, వెంకటేష్, నారాయణ స్వామి, నాగరాజు, జయరాం పాల్గొన్నారు.

గ్రౌండింగ్ వేగవంతం చేయండి : గిరీష



లబ్ధిదారునికి వాహన తాళాలు ఇస్తున్న కలెక్టర్ గిరీష


ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఆక్వా హబ్‌లు, ఫిష్ వెండింగ్, రిటైల్ యూనిట్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆక్వా హబ్, ఫిష్ ఆంధ్ర మినీ ఏర్పాటు, 'డొమెస్టిక్ మార్కెటింగ్ నిర్వహణ' పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషక విలువలు ఎక్కువగా ఉండే చేపలను ప్రజలు తింటే ఆరోగ్యంగా ఉంటారనే అనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన ఆరోగ్యాన్ని ప్రజలకు అందించాలని 'ఫిష్ ఆంధ్ర' స్టాల్స్ ప్రతి మున్సిపాలిటీ, మండలాల్లో ఏర్పాటు చేస్తుందన్నారు. అన్ని రకాల యూనిట్లకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని చెప్పారు. దీనికోసం బ్యాంకుల నుంచి రుణాలు సమకూర్చాలని ఎల్‌డిఎంను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపించినట్లుగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది అన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపాల్టీలోనూ ఒండు చొప్పున 'ఆక్వా హబ్'లు ఏర్పాటు చేసేందుకు లబ్దిదారుల ఎంపిక సత్వరమే పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఎంపికతో పాటు శాంక్షన్, గ్రౌండింగ్ జరగాలన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర మినీ ఔట్‌లెట్లను తీసుకువచ్చిందన్నారు. వచ్చే వారం నాటికి కనీసం 'ఫిష్ ఆంధ్ర మినీ ఫిష్ రిటైల్ ఔట్‌లెట్' 15 యూనిట్లు జిల్లాలో నెలకొల్పాలని డిఆర్‌డిఎ పీడీని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని కచ్చితంగా అధిగమించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద లబ్ధిదారునికి నాలుగు చక్రం వాహనాన్ని కలెక్టర్ పంపిణీ చేశారు. జిల్లాలోని నిరుద్యోగ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి సుస్మిత, ఇరిగేషన్ అధికారి కృష్ణమూర్తి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి : డిపిఒ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మండలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిపిఒ ధనలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక సచివాలయం-3ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, బయోమెట్రిక్, హాజ రుపట్టిక, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను పరిశీలించి, చెత్త నుంచి సంపద తయారీని మెరుగుపరచాలన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజలకు సచివా లయ సిబ్బంది అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిఎల్‌పివో జయకుమారి, ఇఓపిఆర్‌డి పాండురంగన్, ఇఒ ఉదయ్ కుమార్, సచివాలయ సెక్రటరీ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బంది పనితీరుపై ఆరా తీస్తున్న డిపిఒ ధనలక్ష్మి

నేడు కడప విద్యుత్ భవన్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చేఎడుతున్న బహిరంగ విచారణలో 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లోటును రూ.13వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న విద్యుత్ భవన్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్టు సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామ మోహన్ తెలిపారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ నియంత్రణ మండలి ఈనెల 19 నుంచి 21 వరకు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాల్లో బహిరంగ విచారణ చేపడుతోందన్నారు. ఈ బహిరంగ విచారణకు ముందే సిపిఎం తన అభిప్రాయాన్ని, సూచనలను తెలియజేస్తుందన్నారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లోటును విద్యుత్ పంపిణీ సంస్థలు చూపుతున్నాయని తెలిపారు. ఈ లోటు రూ.13వేల కోట్లు ఉందని చెబుతున్నారన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీగా భరించాలని, ఆ మేరకు ప్రజానీకం మీద భారం పడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రతినెలా విద్యుత్ బిల్లుల్లో అదనపు భారం మోపుతున్నారని అన్నారు. ఈ ట్రు ఆప్ ఛార్జీల భారాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించే ప్రతిపాదన కూడా రైతాంగానికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు. స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటును ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ రాయితీ కొనసాగించేలా చూడాలన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఆందోళన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం నాయకులు పి.చంద్రారెడ్డి, ఓబులేసు, ఫారూక్ హుస్సేన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామమోహన్



నమూనా ప్రశ్నపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

కానిస్టేబుల్ నమూనా పరీక్ష విజయవంతం

ప్రజాశక్తి - కడప అర్బన్

డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కానిస్టేబ్ నమూనా పరీక్ష విజయవంతమైంది. బుధవారం డివైఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌విడిసి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ నమూనా పరీక్షలను డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. చిన్ని, వి. శివకుమార్ టీమ్ ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథిగా డివైఎఫ్‌ఐ జిల్లా మాజీ కార్యదర్శి జి. చంద్రశేఖర్ హాజరయ్యారు. ప్రశ్నా పత్రాలను అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష విజయవంతంగా నిర్వహించడం అభినంద నీయమన్నారు. అర్హత కలిగిన విద్యావంతులైన నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతని వారు గుర్తు చేశారు. పోటీ పరీక్షల ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం నేటి నిరుద్యోగ విద్యావంతులైన యువతి, యువకులకు అవసరమని, చెప్పారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్), ఎమ్మెల్సీ లక్ష్మణరావు సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ విద్యావంతులకు 'మోడల్ నమూనా పరీక్షలు' నిర్వహిస్తూ ఉందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం డివైఎఫ్‌ఐ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. జిల్లాలోని బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మల మడుగు, మైదుకూరు, పోరుమామిళ్ల, కడప నగరాలలో ఈ నమూనా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, ఓబులేసు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు ఎం.ఆర్. నాయక్ , ఎస్.రాజేంద్రప్రసాద్, కడప నగర అధ్యక్షులు సురేష్ నాయక్, మాజీ యువజన నాయకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఎస్‌విడిసి యాజమాన్యం ఈ నమూనా పరీక్షలకు అబ్జర్వర్లుగా వారి కళాశాల లెక్చర్స్‌ను పెట్టడం సంతోష కరమన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి నమూనా కానిస్టేబుల్ పరీక్ష విజయవంతంగా జరిగిందని డివైఎఫ్‌ఐ పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్‌పి డిగ్రీ కళాశాలలో ప్రశ్న పత్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన సృజన్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సృజన్ విడుదల చేశారు. సందర్భంగా సృజన్ మాట్లాడుతూ ప్రతిభను కనపరచడంలో అవగాహన కల్పించడంలో డివై ఎఫ్‌ఐ వారు ముందు ఉండడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నాయకులు సాయి, మహేష్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** పట్టణంలోని సృజన, శ్రీచక్ర, పూర్ణ కోచింగ్ సెంటర్లలో డివైఎఫ్ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షా నమూనా పరీక్షలు నిర్వ హించారు. సుమారు 300 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. ముందుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్‌రెడ్డి, జెవివి ఆరోగ్యవిభాగం చక్రధర్ పశ్నా పత్రాలను విడుదల చేశారు.

ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎపి ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఖజానా అధికారి వెంకటేశ్వరరావు డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి రవికుమార్, అనిల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగముని రెడ్డి, బాల ఎల్లారెడ్డి, బాలసుబ్రమణ్యం, కోశాధికారి నగేష్ పాల్గొన్నారు. ఇకెవైసి పట్ల పెన్షనర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధ్యక్షులు చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు చెప్పారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎపిఒ మాధవి

కూలీల సంఖ్య పెంచాలి : ఎపిఒ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచేందుకు టెక్నికల్, ఫీల్డ్‌అసిస్టెంట్లు చొరవ చూపాలని ఎపిఒ మాధవి కోరారు. బుధవారం స్త్రీశక్తి భవన్‌లో ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలను చైతన్యపరిచి పనులకు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి కూలి ఆధార్ నెంబర్‌ను జాబ్‌కార్డుకు అనుసంధానం చేయాలని తెలిపారు. కూలీల పనులు ప్రారంభించినప్పుడు ముగింపు సమయంలో ఫోటోలు తీసి ఆన్లైన్లో సమాచారం అందించాలన్నారు. ప్రతి కూలీ నాలుగు గంటలు పాటు పనిచేసేలా చూడాలని, జరిగిన పనులకు కొలతలు తీసి బిల్లులు చెల్లించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఇంజనీర్ రామన్న పాల్గొన్నారు.


23 నుంచి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు రైల్వేకేంద్రంలోని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో ఈనెల 23, 24, 25వ తేదీలలో షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు స్థానిక మజ్దూర్‌యూనియన్ సెక్రెటరీ కొనిశెట్టి విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి సౌజన్యంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పదివేలు, 7వేలు, 4వేల రూపాయలను విజేతలకు అందజేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 20వ తేది ఎంట్రీలను ఈ సెల్ నెంబర్లకు 9291497006 తెలియజేయాలని, ఈ అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలని విశ్వనాథ్ కోరారు.

రాష్ట్ర స్థాయి షాట్‌పుట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బి.దిగ్విజయ్

రాష్ట్రస్థాయి షార్ట్‌పుట్ క్రీడాపోటీలకు నిమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జడ్పిహైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బి.దిగ్విజయ్ జనవరి 11న మదనపల్లి జడ్పి హైస్కూల్ మైదానంలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కయ్యారని అన్నారు. ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లా పలాసలోని జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థికి అన్ని విధాల సహకరిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు భద్రయ్యను, ఇతర బృందాన్ని అభినందించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వై.ప్రసాద్ యాదవ్

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

విజయవాడలో బుధవారం జరిగిన రాష్ట్ర ఎపిఎన్‌జిఒ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులుగా బండి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.వి.శివారెడ్డి కడప నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మూడోవ సారి వై. ప్రసాద్ యాదవ్ ని రాష్ట్ర కార్యవర్గాని ఏకగ్రీవంగా ఏనుకొన్నారు. ఈ సందర్భంగా వై.ప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ నాకు మరోమారు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.శివారెడ్డి, జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, జిల్లాలోని అన్ని తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు కు రావాల్సిన డిమాండ్స్ పెండింగ్ డిఎలు, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సిపిస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సాధించు కొంటామని ఉద్యోగుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అగ్రహారంలో బోనాల జాతర

కలకడ :సంబేపల్లి మండలం అగ్రహారం నందు బోనాల జాతర నిర్వహించారు. మంగళవారం రాత్రి నుండి గంగమ్మను ప్రత్యేకంగా అలంకరించి, విద్యుత్ దీపాల మధ్య అర్చనలు అభిషేకాలు నిర్వహించి భక్తులు గంగమ్మ కథను భక్తులు వినిపించారు. బుధవారం వేకుజమున అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు తీర్థప్రసాలు పంచిపెట్టారు.

వృద్ధులకు అన్నదానం

బి.కొత్తకోట : బి.కొత్తకోట పట్టణంలోని 108 పైలెట్‌రాజు తన కూతురు గ్రీషిత పుట్టినరోజు సందర్భంగా బుధవారం వాయల్పాడు పట్టణంలోని శ్రీచౌడేశ్వరిదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల్లో చిన్నప్పటి నుండే సేవా దృక్పథాన్ని అలవరచుకునేలా చేయడం తల్లిదండ్రుల బాధ్యత అని రాజు తెలిపారు. సమాజంలో అభాగ్యులను, నిరాదరణకు గురైన వారిని మానవతా దృక్పథంతో ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

ముస్లిములకు కిషోర్ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ముస్లింలను కుక్కలతో పోల్చిన టిడిపి నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తక్షణం క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పతనం తప్పదని వైసిపి మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్, హజ్ కమిటీ మాజీ సభ్యులు కువైట్ ఇబ్రహిం అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కిషోర్ కుమార్‌రెడ్డి ముస్లిం నాయకులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముస్లింలు నమ్మకానికి, విశ్వాసానికి ఆదర్శమని, ముస్లింల సహాయంతోనే నల్లారి కుటుంబం రాజకీయంగా ఎదిగిందన్న విషయాన్ని మరచిపోయి ముస్లింలను చులకన చేస్తూ మాట్లాడడం సమంజసం కాదన్నారు. సమావేశంలో మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, ఇమ్రాన్, ఇర్ఫాన్, అల్లి, జవహర్, చికెన్ మస్తాన్, ఖాద్రి, ఖాదర్ బాషా, అక్బర్ హుస్సేన్, షాహిద్, సాదిక్, గౌస్, అహమ్మద్ బేగ్, అషర్, యూసుఫ్,ముస్తఫా పాల్గొన్నారు.

దుకాణాలకు రెన్యువల్ తప్పనిసరి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

నగర పంచాయతీ కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని దుకాణ యజమానదారులకు ట్రేడ్ లైసెన్స్ నిమిత్తం డిమాండ్ పత్రాలను అందజేశారు. నగర పంచాయతీ సిబ్బంది మోహన వీటిని పంపిణీ చేశారు. నగర పంచాయతీ నిబంధనలకు లోబడి దుకాణదారులు వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నదే డిమాండ్ పత్రం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. వ్యాపారాలు నిర్వహణ కొరకు వ్యాపార అనుమతులు పొంది, వాటిని ప్రతి సంవత్సరం దుకాణదారులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి



రాయచోటి : ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు



గుర్రంకొండ : ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు వర్ధంతి సందర్భంగా రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జ్ రమేష్ కుమార్‌రెడ్డి స్వగృహంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగుజాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు నందమూరి తారక రామా రావు అని కొనియాడారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి, రాయచోటి రూరల్ టిడిపి అధ్యక్షులు మురికినాటిసుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సారెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అజంతుల్లా, బడుగు వాసుదేవుడు, రామకృష్ణ గౌడ్, సర్పంచులుకేశవయ్య , మాజీ ఎంపిటిసి చంద్రాయుడు, ధర్మరాజు ,డాక్టర్ షఫీనాయక్, నాగేంద్రరాజు, దిలీప్‌రాజు, మంజూరు, బోనాల ధన, టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని మండల మాజీ అధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి, మండలాధ్యక్షులు వెంకటరమణ, మండల తెలుగుయువత అధ్యక్షులు చిన్నబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి నిమ్మనపల్లి, వెంకో జీగారిపల్లిలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, నాయకులు ముని రత్నం, సుధాకర్‌రావు, మల్లికార్జున, లక్ష్మన్న, చిన్నబాబు, మేష రామకృష్ణ, విజయ్, మురళీ మోహన్, దేవేందర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, నరేంద్ర, ఖాసింఖాన్, చంద్ర, భూపతి, గోపి పాల్గొన్నారు. **కలికిరి :** తారక రామారావు 27వ వర్ధంతిని క్రాస్‌రోడ్ నాలుగు రోడ్లకూడలిలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఉపాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ ఎంపిపి రహమతుల్లా, అగస్తీశ్వర్, ఎస్‌టి సెల్ నాయకులు శ్రీనివాస్ వర్మ, సహదేవ రెడ్డి, వెంకట్ నారాయణ రెడ్డి, లాయర్ రాంప్రసాద్, ధరణి సత్యారెడ్డి, ఎల్లప్ప, లేపాక్షి అసలం, యువ నాయకుడు అఫ్రోజ్ భాష, సనావుల, ఐటిడిపి షబ్బీర్ హుస్సేన్, మాజీ ఎంపిటి సి జనార్ధన్‌గౌడ్ పాల్గొన్నారు. **కలకడ:** నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలకడలో రక్తదాన శిబిరం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చే ప్రారంభించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, సర్పంచ్ విశ్వనాథనాయుడు, గుర్రం శివకుమార్, మాజీ మండ లఅధ్యక్షులు దగ్గుబాటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మల్లి కార్జున నాయుడు, వెంకటరమణ, రెడ్డప్ప, యశస్వి, పరిటాల శేఖర్ నాయుడు, సుకూర్ అహ్మద్, కరిముల్లా, వై జిలానిభాష, జిరాక్స్ అల్లి, శేఖర్ నాయుడు, రవి, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గుర్రంకొండ :** తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు బస్టాండ్ ఆవరణ నందు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ఏజాజ్ అహ్మద్ రెడ్డి, శేఖర్, మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్, నాయకులు మేకల చలపతిచలమారెడ్డి ఎల్లుట్ల మురళి రామయ్య పాల్గొన్నారు. **రామాపురం :** మండలంలోని నీలకంఠరావుపేట గువ్వల చెరువుఎన్.టి.రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆజామ్, హరిప్రసాద్, కుమార్, షంషీర్, జాఫర్‌ఖాన్, ఉదయ్, మహమ్మద్, పర్వేజ్ పాల్గొన్నారు. **రాయచోటి:** ఎన్‌టి.రామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండలం కమ్మపల్లి వద్ద మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు సుగువాసి ప్రసాద్ బాబు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ బాషా ,టిడిపి మండల అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, నాయకులు సుబ్బయ్య నాయుడు పాల్గొన్నారు. **ములకలచెరువు :** మూడు రోడ్ల కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలు మండల పార్టీ కన్వీనర్ పాలగిరి సిద్ద ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాయచోటి :** పట్టణంలోని మండిపల్లి భవన్‌లో రాంప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టి.రామారావు చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, చీర్ల సుధాకర్, శివారెడ్డి, ఆంజినేయులురెడ్డి, పదిలంశివ, మస్తాన్‌వలి పాల్గొన్నారు. **వీరబల్లి :** ఎన్‌టిఆర్ 27వ వర్ధంతిని రాజంపేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బాణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్ర పటానికి. పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్ బాబు,వీఆర్డీఎస్ సురేం ద్రారెడ్డి, తుమ్మల రమేష్, గుడే నాగార్జున,భాస్కర్ రాజు, సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజనేయుల రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర,పవన్ పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** మండలంలోని బస్టాండ్ వద్ద టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అవికెనాయిక్, తాండ సర్పంచ్ నటరాజ నాయిక్, ప్రధాన కార్యదర్శి కాలేషా, తెలుగు యువత అధ్యక్షుడు నారగంగాధర్, తెలుగు విభాగ రైతు అధ్యక్షుడు తుమ్మల మహేశ్వర, మైసూర్ శ్రీనివాసులు, ప్రచారకార్యదర్శి సాంబ, ఎల్ఐసి సీనా, హసీమ్ సాహెబ్, పెద్దన్న, రఫీ, మస్తాన్ ఖాన్, తిమ్మయ్య చలపతి నాయుడు, మధుకర్ యాదవ్, చిన్న రెడ్డిభాష, నూర్ సాబ్ భరత్, రామచంద్ర పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండలపరిధిలోని టి.కమ్మపల్లి క్రాస్‌రోడ్ రెడ్డిపల్లె చెరువుకట్ట వద్ద ఉన్న ఎన్.టి.రామారావు విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షులు ఆర్.కె.సుధాకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, టిడిపి ఉపాధ్యక్షులు కాపర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలీ జగదీశ్వర్ రెడ్డి, ఎన్ఆర్ఐ కువైట్ జనరల్ సెక్రటరీ మారోతు మల్లి, బిసి నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్, గండికోట రామకృష్ణయ్య, మస్తాన్‌వల్లి, సుధాకర్‌రెడ్డి, పోలినేని సుబ్బంయుడు నాయుడు, బలగాల నరసింహులు, కాకర్లప్రభాకర్, కొండంపల్లి మల్లి, పోతినేనిభరత్, రోహిత్ పాల్గొన్నారు.



పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపిపి

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కోనయ్యగారిపల్లి గ్రామంలో సర్పంచ్ పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పేద మహిళలకు పుల్లంపేట మండల అధ్యక్షులు ముద్ద బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మహిళలకు చీరలు పంచడం ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈ గ్రామంలో ప్రతి ఏడాదితో పాటు ఈ ఏడాది కూడా చీరలు పంచడం, సంక్రాంతి పండగ పురస్కరించుకొని పేద మహిళలకు పంచడం ఆనందంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, నాగ శంకర్ రెడ్డి, నాగలక్ష్మి కాంత్ రెడ్డి, నాగ లీలానంద కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య వాలంటీర్లు, మహిళలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రసాదబాబు

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-రాయచోటి

టిటిడి బోర్డు మాజీమెంబర్, టిడిపి నాయకుడు సుగవాసి ప్రసాదబాబు జన్మదినం సందర్భంగా బుధవారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గాలివీడు రోడ్డు ప్రీతం రెసిడెన్సీ సమీపంలోని టిడిపి కార్యాలయంలో ప్రసాద్ బాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కటార్ శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యువత పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు ఇర్షాద్, మన్నేరు రామాం జనేయులు, సుగువాస శ్రీనివాసులు, అప్పరోజ్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న దళిత, గిరిజన సంఘాల నాయకులు

సబ్ ప్లాన్‌ను యధాతథంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-పీలేరు

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలని కోరుతూ దళిత, గిరిజన సంఘాల నాయకులు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. బుధవారం పీలేరులో వారు ఎమ్మెల్యేను కలిసి మాట్లాడుతూ 2023 జనవరి 23న ఈ చట్టానికి పదేళ్ల కాలపరిమితి ముగియనున్న దృష్ట్యా ప్రభుత్వం తగిన ఆలోచన చేసి చట్టం పటిష్ట అమలుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇతర సామాజిక వర్గాల స్థాయికి ఎస్‌సి, ఎస్‌టి వర్గాలను కూడా తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ చట్టాన్ని తీసుకవచ్చారని అన్నారు. అనుకున్న లక్ష్యం నెరవేరలేదన్న విషయాన్ని గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ లెక్కల ఆధారంగా ఈ చట్టాన్ని కాలపరిమితులతో పని లేకుండా నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరే వరకు అమలయ్యేటట్లు చూడాలన్నారు. గతంకంటే అత్యధిక మంది ఎస్‌సి, ఎస్‌టిలు నిరుపేదల జాబితాలోకి వెళ్లిపోయారన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం పునరాలోచించి శాసనసభలో తీర్మానం చేయాలని ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని యధాతథంగా అమలయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, భారతీయ అంబేడ్కర్ సేన పీలేరు మండల అధ్యక్షులు తంగేళ్ల నాగేంద్ర, రాష్ట్ర గిరిజన సమైక్య నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్‌కుమార్, మాలమహానాడు సీనియర్ నాయకులు కె. గట్టప్ప, జి. విజయ్ పాల్గొన్నారు.

ప్రమాదాలను అరికడదాం : ఎంవిఐ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అందరూ రహదారి భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను అరికడదామని పులివెందుల ఎంవిఐ బి.వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు ఈనెల 18వ తేదీ నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు తెలి పారు. ఇందులో భాగంగా కడప డిటిసి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపకూడదన్నారు. ముఖ్యంగా చిన్న వయసు పిల్లలకు వాహనాలు ఇవ్వకూ డదని సూచించారు. రహదారి నియమాలను పాటించడం వల్ల ప్రమా దాలను చాలా వరకు నివారించవచ్చునని ఎంవిఐ వివరించారు. మలుపుల వద్ద అతివేగంగా వెళ్లడం ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. అలాంటి ప్రదేశాల్లో సూచిక బోర్డులుంటాయని, వాటిని చూసి వెళ్లాలన్నారు. కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ఖచ్చితంగా పెట్టుకోవాలన్నారు. ద్విచక్ర వాహనంలో వెళ్లేవారు హెల్మెట్ ధరించాలన్నారు. సెల్‌ఫోన్‌తో మాట్లాడుతూ వాహనాన్ని నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని పులివెందుల ట్రాఫిక్ సిఐ వెంకటేశులు పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఆయన పలుచోట్ల సిబ్బం దితో వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ అడ్డుగా పెట్టిన పలు వాహనాలకు జరిమానా విధించారు. ఆ మేరకు ద్విచక్ర వాహన దారులు, నాలుగు చక్రాల వాహనదారులు తప్పని సరిగా తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 15 కేసులకు సంబంధించి రూ.4,025 జరిమానా విధించామని సిఐ తెలిపారు.

సంక్షేమ పథకాల ప్రదాత సిఎం జగన్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కృష్ణ, గుంటూరు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ తపటం కల్పలతారెడ్డి కోరారు. మిట్ట మల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో బుధవారం ఉపాధ్యా యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రదాత సిఎం జగన్ అని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రవీంద్రారెడ్డికి కూడా మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి పురపాలక ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి ఉపాధ్యాయులు జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు బియ్యం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పారిశుధ్య కార్మికులకు బియ్యం అందజేత

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు, వాటర్ కార్మికులకు దాదాపు 23 మందికి మనిషికి 25 కేజీల బియ్యం బస్తాలను జనాబ్ ఎస్‌టి ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సమక్షంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఎజిపి షమీవుల్లా ఖాన్, వర్క్ బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, వైసిపి సీనియర్ నాయకులు నడివిడి సుధాకర్, మండల ఉపాధ్యక్షురాలు తుమ్మల భావన, శ్రీధర్ గౌడ్, మండల కన్వీనర్ మైనారిటీ విభాగం మన్సూర్ అలీఖాన్, చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ట్రస్ట్ సభ్యులు కరిముల్లా ఖాన్ మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి సెలవు దినాలకు నోచుకోకుండా పనిచేశారని అభినందించారు. సహకారాలకి ట్రస్ట్ తరపున ఒక చిన్న సేవాకానుక ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిసి నాయకులు తుమ్మల శ్రీధర్ గౌడ్, సలీం పాల్గొన్నారు.



వాహనదారులు,ప్రయాణికులకు సలహాలు ఇస్తున్న ఎస్ఐ రమేష్ బాబు

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని రాయచోటి-బెంగళూరు జాతీయ రహదారిపై ఓవర్ లోడ్‌తో వెళుతున్న వాహనాలను నిలిపి డ్రైవర్లకు, ప్రయాణికులకు పోలీస్ సిబ్బంది కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనానికి ఇన్సూరెన్స్, సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.వాహనదారుడు అన్ని రికార్డులు కలిగివుంటే ప్రమాదం సంభవిస్తే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన సూచించారు.

అన్నదాన ఏర్పాట్లకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మహాశివరాత్రికి మల్లెకొండకు వచ్చే భక్తులకు మల్లికార్జున స్వామి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్షలాదిమంది భక్తులకు అన్న సంతర్పణ సందర్భంగా బుధవారం అన్నదాన కమిటీ అధ్యక్షులు రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట మెడికల్ షాప్ నారాయణరెడ్డి, వెంకటరమణారెడ్డి, శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, సహదేవ, కరీం పాల్గొన్నారు.

అన్నమాచార్య అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి - రాజంపేట

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్న షేక్ కరిముల్లాకు జెఎన్‌టియు అనంతపురం వారిచే పిహెచ్‌డి ప్రదానం చేశారు. బ్లెండెడ్ ఆప్టిమైజేషన్ అప్రోచ్ ఫర్ ప్లేస్ మెంట్ అండ్ రూటింగ్ విత్ కంజేషన్ ఎస్టిమేషన్ అండ్ రిడక్షన్ ఇన్ విఎల్ఎస్ఐ ఫిజికల్ డిజైన్ ఆటోమేషన్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ అందించారు. డాక్టర్ డి.విష్ణువర్ధన్, అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్, జెఎన్‌టియు కాలేజ్‌ఆఫ్‌ఇంజనీరింగ్ వారి పర్యవేక్షణలో కరీముల్లా పిహెచ్‌డి పూర్తి చేశారు. ఈ పరిశోధనలో ఐసి ఫ్యాబ్రికేషన్ లో డిజైన్ ఇంప్లిమెంటేషన్ అతి తక్కువ సైజులో తయారు చేయడంలో ఉపయోగపడుతుందని, దీనివలన ఎలక్ట్రానిక్ పరికరాలు పరిమాణం చాలా తక్కువగా డిజైన్ చేయడమే కాకుండా తక్కువ శక్తిని వినియోగించుకొని ఎక్కువ కాలం పనిచేసేలా తయారు చేయవచ్చన్నారు. వీటి వలన తక్కువ ధరలో ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మార్కెట్‌లో లభ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పాగంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.నాగరాజు, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం డాక్టర్ షేక్ కరిముల్లాను అభినందించారు.

క్రైం కార్నర్

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వివాహిత పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించింది. రామసముద్రం మండలం గుంతఎండి గ్రామానికి చెందిన శంకరరెడ్డి భార్య వెంకటలక్ష్మి (30) వ్యవసాయ పనులు చేస్తుండేది. కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన బుధవారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండలపరిధిలోని మంగంపేట ఆర్ఆర్ సెంటర్‌లో నివసిస్తున్న పోలి తిమ్మప్ప అనే వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతదేహానికి గుంతకల్ డివిజన్ రైల్వే నెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామస్తులు పలువురు మంగంపేట వాసులు పాల్గొనారు.

రోడ్డు ప్రమాదంలో విఆర్‌ఒకు గాయాలు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి



రోడ్డు ప్రమాదంలో గాయపడిన విఆర్‌ఒ వలీబాషా

మండల కేంద్ర మైన లక్కిరెడ్డిపల్లెలోని లక్కిరెడ్డిపల్లి-2 విఆర్‌ఒగా పని చేస్తున్న వలీబాష బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఓటుకు ఆధార్ అనుసంధానం నమోదు పనిలో భాగంగా పని పూర్తి చేసుకుని సచివాలయానికి కాలి నడకతో వెళుతుండగా రామాపురం వైపు నుంచి వస్తున్న స్కూటరు ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు విఆర్‌ఒను ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారిస్తుండగా, పరిస్థితి విష మించడంతో మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించినట్లు వైద్యులు తెలిపారు.

నలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని శివపురం పంచాయతీ సమీపంలో పేకాట స్థావరాలపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఈ దాడిలో నలుగురు పేకాట రాయుళ్లతో పాటు వారి వద్ద నుంచి రూ.4100లు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.